విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 18,సెప్టెంబరు 2024

ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి-ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర–ఉరవకొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య పేర్కొన్నారు.మంగళవారం స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ మహాసభలను నియోజకవర్గ నాయకులు చందు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని హాస్టల్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాతబడిన ప్రభుత్వ హాస్టలను నూతన భవనాలు నిర్మించాలని పేర్కొన్నారు. కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో కుందుర్పి మండలంలో పెండింగ్లో ఉన్న గురుకుల పాఠశాల నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్ర చట్టాన్ని తీసుకువచ్చినప్పటికీ అవి అమలుపరచడంలో విద్యాశాఖ అధికారులు వైఫల్యం చెందారని పేర్కొన్నారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం అయినా ఫీజు నియంత్ర చట్టాన్ని కార్పొరేట్ విద్యాసంస్థలలో పటిష్టంగా అమలు చేయడానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం విద్యను కాషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తుందన్నారు.దేశం కోసం స్వతంత్ర పోరాటంలో ప్రాణ త్యాగాలు చేసిన వ్యక్తుల యొక్క చరిత్రను పాఠ్యాంశాలలో తొలగించి సంబంధం లేని వ్యక్తుల యొక్క పేర్లను పాఠ్యాంశాలు చేర్చడాన్ని ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. జీవో నెంబర్ 77 రద్దు చేసి ఉన్నత చదువులు చదువుకునేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.. విద్యారంగంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19, 20వ తేదీలలో కళ్యాణ్ దుర్గం పట్టణంలో జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభలలో విద్యారంగ సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు హరున్ రషీద్దతితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడిగా హారూన్ రషీద్

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని మంగళవారం జిల్లా అధ్యక్షులు రమణయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గం అధ్యక్షులుగా హారుణ్ రషీద్, ఉపాధ్యక్షులుగా రాజు, లెనిన్, సురేష్, ప్రధాన కార్యదర్శిగా తగ్గుపర్తి చందు,సహాయ కార్యదర్శులుగా నవీన్, రాజేష్, అభిషేక్, చరణ్ కుమార్,కోశాధికారిగా రాజు మరో 21 మంది కార్యవర్గ సభ్యులు 43 మంది కౌన్సిల్ సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు రమణయ్య తెలిపారు. నూతన కమిటీ ఉరవకొండ నియోజకవర్గంలో ఏఐఎస్ఎఫ్ ను బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు.

పెంచిన నిత్యవసర ధరలు తగ్గించాల్సిందే-సీపీఐ

విశాలాంధ్ర–రాయదుర్గం అర్బన్: పెంచిన నిత్యవసర ధరలు తగ్గించి..రాష్ట్ర ప్రజలను ఆదుకోవడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందాయనీ సీపీఐ జిల్లా కార్యదర్మివర్గ సభ్యులు ఎం డీ సంజీవప్ప ఆరోపించారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం పట్టణ కార్యదర్శి కొ్ట్రేష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సంజీవప్ప ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు పెంచిన ధరలను నియంత్రిస్తా మని, పేద ప్రజలకు నిత్యవసర ధరలు అందుబాటులోకి తెస్తామని, పెంచిన వంట గ్యాస్ ధరలు, పెట్రో,డీజిల్ ధరలు తగ్గిస్తామని చెప్పిన ప్రభుత్వం అధి కారంలోకొచ్చిన తర్వాత పూర్తిగా విస్మ రించిందని అసహనం వ్యక్తం చేశారు. ఇకనుంచి ప్రతి నియోజకవర్గంలోని గ్రామస్థాయి సమస్యలు తెలుసుకొని పల్లెనిద్ర చేపడు తున్నామని తెలిపారు. పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణాలు బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు.

ఈ సమావేశంలో కార్యదర్శి నాగార్జున,సీపీఐ రాయదుర్గం మండల కార్యదర్శి దుర్గన్న. గుమ్మగట్ట మండల కార్యదర్శి తిప్పేస్వామి, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు నర్సింహులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నాయకురాలు పార్వతి, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీ నమోదు గడువులోగా పూర్తి చేయండి
జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: ఈ పంట కార్యక్రమంలో భాగంగా రైతుల ఈకేవైసీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం యాడికి మండలం నిట్టూరులో చేపట్టిన ఈకేవైసీ అథంటికేషన్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఈకేవైసీ అథంటికేషన్ కార్యక్రమం గురించి మీకు సమాచారం ఉందా లేదా అని జేసీ అడిగి తెలుసుకున్నారు.అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరూ తమ భూమి,పంట వివరాలు సక్రమంగా ఉన్నది లేనిది పరిశీలించుకున్న తర్వాతనే ఈకేవైసీ అథంటికేషన్ ప్రక్రియను చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం..!

విశాలాంధ్ర–రాప్తాడు: మండలంలోని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని డ్వామా అడిషనల్ పీడీ సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. దేశంలో స్వచ్ఛభారత్ మిషన్‌ను ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా స్వచ్ఛతా హీ సేవ పరిశుభ్రత కార్యక్రమాలు, అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ దివస్‌ను నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాప్తాడులో పారిశుద్ధ్య కార్మికులు, విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాల్మన్, ఈవోఆర్డీ నరసింహారెడ్డి, సర్పంచ్ సాకే తిరుపాలు, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

విశాలాంధ్ర–ఉరవకొండ: ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి ఖో ఖో క్రీడా పోటీలకు వజ్ర కరూర్ మండలం చిన్న హెూతురుకు చెందిన పి జ్యోతిరామ్, ఉరవకొండకి చెందిన స్వప్నలు ఎంపికైనట్లు వ్యాయామోపాధ్యాయులు మారుతి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ప్రకాశం జిల్లా పంగులూరులో ఆంధ్ర ఖోఖో అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎంపికలు 170 మంది బాల బాలికలు పాల్గొనడం జరిగిందని ఇందులో ప్రతిభ కనబరిచిన 15 మంది బాలికలను మరో 15 మంది బాలురులను సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. అనంతపురం జిల్లా నుంచి జాతీయ స్థాయి జట్టుకు ఎంపికైన జ్యోతి రామ్ కె స్వప్నను ఆంధ్ర కోకో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లారెడ్డి,సంఘం ప్రతినిధులు భీమిరెడ్డి, కేశన్న, నిరంజన్ అభినందించినట్లు ఆయన తెలిపారు.

23 లోగా రైతులు ఈక్రాఫ్ బుకింగ్ చేయించుకోవాలి

విశాలాంధ్ర–శింగనమల: మండలంలోని రైతులందరూ సాగు చేసుకున్న పంటలు ఈనెల 23 లోగా పంటల నమోదుతో పాటుగా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ రైతులకు సూచించారు. సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లోని వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి పూర్తి చేసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ప్రభుత్వం అందించు పథకాలకు అనర్హులవుతారని వివరించారు.

నులి పురుగుల నివారణతో ఆరోగ్యం

విశాలాంధ్ర–శెట్టూరు: నులి పురుగుల నివారణతో పిల్లలు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారని ఇంచార్జ్ ఎంపీడీవో రఘురామారావు డా. వేణు కార్తీక్ తహసీల్దార్ ఈశ్వరశెట్టిలు పేర్కొన్నారు. మంగళ వారం జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని అంగన్వాడి సెంటర్-2లో నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాల్లో అంగన్వాడి కేంద్రాల్లోనూ ఈ కార్యక్రమం చేపట్టారు. 94 శాతం పూర్త యిందన్నారు. 19 ఏళ్లలోపు బాల బాలికలో నులి పురుగుల వ్యాప్తి అధికంగా ఉంటుందన్నారు. దీంతో రక్తహీనత పిల్లలో ఎదుగుదల లోపించడంతో పాటు కడుపునొప్పి వస్తుందన్నారు. బాల బాలికలు అల్బెండజోల్ మాత్రను చప్పరించడం ద్వారా నులి పురుగులు చనిపోతాయున్నారు. రక్తహీనత నుంచి కోలుకుంటున్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్, సిహెచ్‌వో శోభ రాణి, విద్యాశాఖ అధికారి-2 వాణిదేవి, సర్పంచ్ కుమార్, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధమ్మ, సూపర్వైజర్ లీలావతి, మాజీ జెడ్పిటిసి గురుప్రసాద్, పంచాయతి కార్యదర్శి వ్యాసరావు, ఏఎన్ఎం భారతి, అంగన్వాడి టీచర్లు అపర్ణ, భీమక్క విశాలమ్మ, చిన్నారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పత్తి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర–పామిడి: రసం పీల్చే పురుగులను గుర్తించేందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు మద్దిలేటి, ఏవో డి.లీనా వసుంధర, మండలంలోని నీలూరు పలు గ్రామాల్లో సాగు చేసిన పత్తి పంట పొలాలను మంగళవారం సందర్శించారు.రైతులతో కలిసి పంటను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో శైలజ కుమారి, ప్రసాద్, శ్రీనివాసులు, రామాంజనేయులు, గ్రామ రైతులు దేవేందర్ రెడ్డి, వెంకటేష్, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

19న ఉచిత గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర–బొమ్మనహాళ్ : మండల కేంద్రమైన బొమ్మనహాల్‌లోని మార్క్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ సహకారం.. అంబేద్కర్ సేన వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఈనెల 19న ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు సాకే రమేష్,ఉలికేరి నాగార్జున,కె.సి పవన్‌లు తెలిపారు. 19న గురువారం ఉదయం 10 నుంచి 2 గంటల వరకు తుంగభద్ర మహిళా సమైక్య వెలుగు కార్యాలయంలో నిర్వహించనున్న వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. మార్క్ సూపర్ స్పెషాలిటీ,గుండె హాస్పిటల్‌లో ఎన్టీఆర్ వైద్య సేవ సదుపాయం ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. ఈ ఉచిత గుండె వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

యాడికి ప్రాజెక్టుకు కామ్రేడ్ వీకే ఆదినారాయణరెడ్డి పేరు పెట్టాలి

జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ కు సీపీఐ నాయకుల వినతి

విశాలాంధ్ర–యాడికి: యాడికి ప్రాజెక్టుకు, స్వాతంత్ర సమరయోధులు, భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుల్లో ప్రముఖులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ వీకే ఆది నారాయణరెడ్డి పేరు పెట్టాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమం యాడికిలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేశారు. అందులో భాగంగా జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ హాజరయ్యారు. విషయం తెలుసుకున్న సీపీఐ నాయకులు అక్కడకు చేరుకొని జేసీకి వినతి పత్రం అందజేశారు. అనంతరం సీపీఐ నాయకులు మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టు సాధనకు రాయలసీమ అభివృద్ధి కోసం అనంతపురం జిల్లాను కరువు కోరల నుండి కాపాడాలంటూ పలు ఉద్యమాలు, పోరాటాలను ఆదినారాయణరెడ్డి ముందుండి పోరాడారన్నారు. ఆయన పోరాటాలకు స్ఫూర్తిగా యాడికి కాలువకు వీకే ఆదినారాయణరెడ్డి నామకరణం చేసి యాడికి కాలువకు నీటిని విడుదల చేయాలని,యాడికి మండల రైతులను ఆదుకోవాలన్నారు. అదే విధంగా రైతులకు 9 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్లతో వినతి పత్రంఅందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండలకార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సీపీఐ సీనియర్ నాయకులు శివన్న చేనేత, మండల కార్యదర్శి బందారు రాఘవ తదితరులు పాల్గొన్నారు.

20న జాబ్ మేళా

విశాలాంధ్ర-ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 20న ఏపీఎస్ఎస్ డిసి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అశ్రఫ్ అలీ మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆనంద్ రాజ్ కుమార్ తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ అపోలో ఫార్మసీ, వికాస్, డీఎస్సీ లాంటి ప్రముఖ కంపెనీలు పాల్గొన బోతున్నాయని, 10 నుంచి పీజీ వరకు చదువుకున్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జాబ్ మేళా కి సంభందించిన వివరాలకు కళాశాల హెడ్ అఫ్ సెక్షన్ వై. సురేష్ బాబు ఏపీఎస్ఎస్ డిసి కోఆర్డినేటర్ జయలక్ష్మి అనిల్ ని లేదా 70138 00115 నెంబర్ ని సంప్రదించాలని తెలిపారు.

పామిడిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

ప్రభుత్వ వసతి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి
ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వినోద్

విశాలాంధ్ర–పామిడి: మండల కేంద్రమైన పామిడిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలు ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు వినోద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ నియోజకవర్గ కోశాధికారి పి. అఖిల్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు వి.వినోద్ హాజంయ్యారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వి.వినోద్ కోశాధికారి పి.అఖిల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాతబడిన ప్రభుత్వ హాస్టలను నూతన భవనాలు నిర్మించాలని కోరారు. పామిడి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి అదేవిధంగా పెండింగ్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరిగోడ నిర్మాణం పూర్తిచేసి విద్యార్థులకు రక్షణ కల్పించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్ర చట్టాన్ని తీసుకువచ్చినప్పటికీ అవి అమలు పరచడంలో జిల్లా విద్యాశాఖ అధికారులు వైఫల్యం చెందారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఫీజు నియంత్ర చట్టాన్ని కార్పొరేట్ విద్యాసంస్థల్లో పటిష్టంగా అమలు చేసి జిల్లా విద్యాశాఖ అధికారులు దానిని సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక అధికారిని నియమించాలని కోరారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వచ్చినప్పటికీ విద్యను కాషాయీకరణ చేసేందుకు యత్నిస్తోందని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన చరిత్రను పాఠ్యాంశాల్లో తొలగించి, భారత దేశ స్వాతంత్ర పోరాటంలో సంబంధం లేని వ్యక్తుల చరిత్రను పాఠ్యాంశాల్లోకి తీసుకురావడాన్ని తప్పు పట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా జీవో నెంబర్ 77 రద్దు చేస్తూ ఉన్నత చదువులు చదువుకునేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలోని సమస్యల పరిష్కారానికి ఈనెల 19 20 తేదీల్లో కళ్యాణ్ దుర్గం పట్టణంలో జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ మహాసభల్లో విద్యారంగ సమస్యలపై సుదీర్ఘంగాచర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. పామిడి మండల నూతన కౌన్సిల్ను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు ఈశ్వర్, ఉపాధ్యక్షులుగా మనోజ్ తనీష్, గణేష్ ప్రధాన కార్యదర్శి శ్యామ్‌కుమార్, కోశాధికారిగా రాజ్ మనోజ్‌తో పాటు 12మంది కార్యవర్గ సభ్యులు, 33 మంది కౌన్సిల్, మహిళల నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులు ఆర్.గంగ ఉపాధ్యక్షులు ఎస్.సుభాని ఆర్.సుప్రజ,జ్యోతి ప్రధాన కార్యదర్శి ఎన్.చందన సహాయ కార్యదర్శులు టీ.మేఘన పి.సుభాని మైత్రి 9 మంది కార్యవర్గ సభ్యులు 24 మంది కౌన్సిల్ సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో ప్రపంచ రోగుల భద్రత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర–అనంతపురం: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు సర్జరీ విభాగము సెమినార్ హాల్ లో "ప్రపంచ రోగుల భద్రత దినోత్సవ వేడుకలు (పేషెంట్స్ సేఫ్టీ డే) సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెంట్ డా. వెంకటేశ్వరరావు అధ్యక్షతన పేషెంట్స్‌కు.. అటెండెన్స్‌కు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. మాణిక్యరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి దేవి, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డా. పాల్ రవి కుమార్, సర్జరీ విభాగం హెచ్‌వోడీ డా. రామస్వామి నాయక్, ఆర్ఎంవో డా.హేమలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి ఏటా సెప్టెంబర్ 17న ప్రపంచ పేషెంట్స్ సేఫ్టీ డే గా నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది "రోగి భద్రత కోసం రోగనిర్ధారణను మెరుగుపరచడం -దీన్ని సరిగ్గా పొందండి సురక్షితంగాఉండండి" అన్న నినాదంతో ప్రజలకు అవగాహన కల్పి స్తుందని తెలిపారు. ఏవ్యాధి కైనా వ్యాధి నిర్ధారణ ముఖ్యమని వ్యాధి నిర్ధారణ కచ్చితంగా తెలిసినప్పుడే ఏ వైద్యుడు అయినా సరైన వైద్యం అందిస్తారని తెలిపారు. మొదటగా వ్యాధి నిర్ధారణ గావించుకొని వైద్యం పొందాలని సూచిం చారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అన్ని రకాల వ్యాధులకు వ్యాధి నిర్ధారణ ఉచితంగా చేయడం జరుగు తుందని ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగిం చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విప్లవంలా స్వచ్ఛత హి సేవ-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర–అనంతపురం: స్వచ్ఛత హి సేవ" కింద విప్లవంలా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ - 2024లో భాగంగా అనంత మున్సిపల్ కార్పొరేషన్-ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు భాగస్వామ్యంతో మంగళవారం నగరంలోని టవర్ క్లాక్ వద్ద మానవహారం నిర్వహించారు. అనంతరం టవర్‌క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ-2024 కార్యక్రమాన్ని ఈనెల 14న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదలు పెట్టారని, ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఓ కార్యక్రమం అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. మన జిల్లా, పట్టణం, మండలం, గ్రామం, వీధి, మన ఇళ్లు, మన కార్యాలయం అన్ని కూడా స్వచ్ఛంగా ఉంచాలన్నారు. 2017 నుంచి ఈకార్యక్రమాలు నిర్వహిస్తుండగా, ఈ ఏడాది స్వచ్ఛత హి సేవ పేరుతో మొదలుపెట్టామన్నారు. నగరంలోని టవర్ క్లాక్ వద్ద మానవహారం నిర్వహించామని, ఇందులో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. నగరంలో ఎక్కడా ప్లాస్టిక్ ఉపయోగించకుండా పారిశుద్ధ్యకార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వచ్ఛత పట్ల మన స్వభవంలోనూ, సంస్కారంలోనూ మార్పు రావాలన్నారు. స్వచ్ఛత హి సేవ కింద విజయవంతంగా కార్యక్రమాలు చేపట్టి ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. జిల్లా కలెక్టర్ అందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంత మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు విజయభాస్కర్‌రెడ్డి,వాసంతి సాహిత్య, ఆర్డీవో వసంత బాబు, మున్సిపల్ కమిషనర్ పివిఎస్ఎన్ మూర్తి, అదనపు కమిషనర్ శ్రీహరి, డిఎస్డివో షఫీ, డిఐపిఆర్ఓ గురు స్వామిశెట్టి, తహసీల్దార్ హరి కుమార్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఏపీసీయూలో ఘనంగా హరితోత్సవం

విశాలాంధ్ర–అనంతపురం: భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమం కింద మంగళవారం ఏపీ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఒక రోజు ప్లాంటేషన్ డ్రైవ్‌ను ఉపకులపతి, ఆచార్య ఎస్.ఏ. కోరి, డీన్, ఆచార్య సి. శీలారెడ్డిల మార్గదర్శకత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్, 2024 నాటికి 80 కోట్ల మొక్కలను నాటడం, 2025 మార్చి నాటికి 140 కోట్ల తోటలను పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. పర్యావరణ అవగాహనను కల్పించడానికి, క్యాంపస్‌లో పచ్చదనాన్ని పెంపొందించడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.మొక్కల పెంపకం ద్వారా క్యాంపస్ వాతావరణాన్ని మెరుగు పరచడానికి చేయవలసిన సమష్టి కృషిలో విశ్వవిద్యాలయాన్ని నిమగ్నం చేయడం ఈడ్రైవ్ లక్ష్యమని పేర్కొన్నారు. "ఏక్ పేడ్ మా కే నామ్" ప్లాంటేషన్ డ్రైవ్ అనేది జంతలూరులోని ఆంధ్ర ప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయ శాశ్వత ప్రాంగణంలో హరితావరణాన్ని, పర్యావరణ నాణ్యతను పెంపొందించడానికి ఒక గొప్ప అడుగు. విశ్వవిద్యాలయ విద్యార్థులలో పర్యావరణ బాధ్యతను పెంపొందించడం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర బాగా అధ్యాపకులు రామకృష్ణారెడ్డి, ప్లాంటేషన్ కమిటీ సభ్యులు, ఎన్ఎస్ఎస్ సెల్, అధ్యాపకులు, పీహెచ్ .డి . విద్యార్థులు యు.జి, పీజీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది కొరత తీర్చండి

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: అనంతపురం జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమల రావుకు విజ్ఞప్తి చేశారు. ఆయన మంగళవారం సాయంత్రం మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో డీజీపీ తిరుమలరావుని కలిశారు. సిబ్బంది కొరతతో పోలీసులు విపరీతమైన పని భారాన్ని భరించాల్సివస్తోందని కాలవ తెలిపారు. ముఖ్యంగా కర్ణాటక సరిహద్దులోని రాయదుర్గం నియోజకవర్గంలోని ఐదు పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుళ్ల కొరత అధికంగా ఉందన్నారు. ఫలితంగా సరిహద్దు నిఘాతో పాటు ఇతర పోలీసు కార్యక్రమాలకు ఇబ్బందిగా మారిందన్నారు. పోలీసుసిబ్బంది కొరతను తీర్చడానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కాలవ పోలీసు బాస్‌ను కోరారు.

బాధితునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర–రాప్తాడు: అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాప్తాడుకు చెందిన మండల శీనా కుమారుడు మండల నారాయణస్వామిని ఎస్ జె ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత, టీడీపీ నాయకుడు సాకే జయరాముడు మంగళవారం పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. టీడీపీ సీనియర్ నాయకులు చేవల సంఘం అధ్యక్షుడు జూటూరు రామకృష్ణ, సాకే రామాంజి, రాముడు ఉన్నారు.

పౌష్టికారంతో చిన్నారుల ఆరోగ్యం సొంతం

విశాలాంధ్ర–రాప్తాడు: పౌష్టికారంతో చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరత్న తెలిపారు. మండల కేంద్రంలోని ఐదో అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా నాణ్యమైన పోషకాహారం తీసుకోవాలన్నారు. అదేవిధంగా పరిసరాల్లో పారిశుద్ధ్యం తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. చిన్నారుల్లో నులిపురిగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. అంగన్వాడీ కార్యకర్త ఎం.భారతి, ఆయా రత్నమ్మ ఉన్నారు.

గుత్తిలో వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్...

విశాలాంధ్ర–గుత్తి: మండల వర్కింగ్ జర్నలిస్టులు యూనియన్ సభ్యులు మంగళవారం ఇంటి నివేశ స్థలాల మంజూరు చేయాలని తహశీల్దార్ ఓబులేసును కలసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇంటి నివాస స్థలాలు ఇవ్వాలని తహసీల్దారు కోరినట్లు తెలిపారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశామని వారు వివరించారు.

పేదలకు అందలేని ఎత్తులో ధరలు

విశాలాంధ్ర–శింగనమల: నిత్యావసర వస్తువులు, కూరగాయలు కొనలేం.. తినలేమంటూ సామాన్య, పేద, బడుగు బలహీన వర్గాలకు అందు బాటులో లేకుండా ధరలు ఆకాశాన్నంటుతున్న నిత్యవసర వస్తువులు కూరగాయల ధరలు అమాంతంగా పెరిగిపోవడంతో సామాన్యులు కొనలేక, తినలేకఅందుబాటులో లేకుండా రోజురోజుకు పెరిగి వీటి ధరలను నియంత్రించలేక పోతున్నాయని, సామాన్య పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు వీటిని కొనలేక తినలేక అనారోగ్యాల బారిన పడే అవకాశం మెండుగా ఉన్నదని, ప్రభుత్వం వెంటనే స్పందించి కూరగాయల,నిత్యావసర ధరలు తగ్గించాలని ప్రజలు వేడుకొంటున్నారు. సామాన్యులకు అందుబాటులో అందుబాటులో ఉండేలా ధరలు నియంత్రించాలని ప్రజల వేడుకుంటున్నారు. కూరగాయలను, ప్రభుత్వమే కొని తక్కువ ధరలకు విక్రయించాలని బ్లాక్ మార్కెట్లలో అమ్ముతున్న వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మొక్కలు నాటుదాం.. పర్యావరణం కాపాడుదాం..!

విశాలాంధ్ర–రాప్తాదు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని వాటర్ షెడ్ ఏపీడీ సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. అమ్మ పేరుతో ఒక మొక్క అనే నినాదంతో మంగళవారం డ్వామా ఆధ్వర్యంలో రాప్తాడుకు చెందిన తలారి లక్ష్మీనారాయణ పొలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మొక్కలు ఎక్కువగా నాటడం వల్ల తల్లిలాంటి ప్రకృతిని కాపాడిన వారమవుతామని, అది మన సామాజిక బాధ్యతన్నారు. పర్యావరణాన్ని రక్షించుకుంటే భావితరాలకు మనుగడ ఉంటుందని, దీనిద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం అవుతుందన్నారు. కార్యక్రమంలో డ్వామా ఏపీడీ అనురాధ, ఎంపీడీఓ సాల్మన్, ఏపీఓ సావిత్రి, ఈసీ మురళీ, టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు, టీడీపీ కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచ్ సాకే తిరుపాలు, జూటూరు రామకృష్ణ, సాకే జయరాముడు, అంజినప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి శివ తదితరులున్నారు.

పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: జిల్లా వ్యాప్తంగా పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ సహి సేవ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించడంతో కొత్త చెరువులోని నాలుగు రోడ్ల కూడలిలో మంగళవారం ఉదయం ప్రారంభించారు. ముందుగా ర్యాలీలో విద్యార్థులు,ఆయా శాఖల అధికారులు గాంధీనగర్ పాఠశాల నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ప్ల కార్డులు చేతపట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని, ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి తమ వంతు కృషి చేయాలి అన్నారు. గ్రామాల్లో వీధుల్లో పాఠశాలల్లో కళాశాలలో ప్రభుత్వ ఆసుపత్రులు వీటి వద్ద పరిశుభ్రతగా ఉంచాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈకార్యక్రమం నేటి నుండి అక్టోబర్ 2వరకు కొనసాగు తుందని, ప్రతి గ్రామంలోనూ సర్పంచులు, అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ, డీఆర్డీ ఏపీడీ నరసయ్య, మండల ప్రత్యేకాధికారి శివ రంగ ప్రసాద్, పుట్టపర్తి డీఎల్పీవో శివకుమారి, ఎంపీడీవో బారన్ సాహెబ్, ఎంఈఓలు రెడ్డప్ప, జైచంద్ర, ఉప తహసీల్దార్ స్వాతి, ఏపీవో నాగిరెడ్డి, ఇన్చార్జి కార్యదర్శి సురేందర్ రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచు రాధా నాగరాజు, ఎంపీటీసీ రఫీ, అంగన్వాడి కార్యకర్తలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమర రాజా కంపెనీ ఉద్యోగాలకు ఎంపిక

మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ప్రతి మనిషి ఉద్యోగమే జీవిత ఆశయంగా ఉన్న నిరుద్యోగ యువతకు అమర రాజా కంపెనీ నిర్వహించిన జాబు మేళకు 110 మంది యువత ఎంపిక కావడం అభినందనీయమని ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిలుపేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించారు. ఇందులో 161 మంది హాజరుకాగా 110 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ మంత్రి మాట్లాడుతూ ప్రముఖ కంపెనీలలో అమరరాజా కంపెనీ ఒకటిగా ఉందన్నారు. తాము ఆ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడినందున నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. భవిష్యత్తులో ఏపీని పరిశ్రమల హబ్‌గా మార్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నాడన్నారు. 20 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందన్నారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అమర రాజా కంపెనీ ప్రతినిధులు కళ్యాణ్, చిట్టిబాబు, ఏపీడి కంపెనీ ప్రతినిధి చంద్రశేఖర్, టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ పుడా చైర్మన్ కడియాల సుధాకర్ నాయుడు, జిల్లా పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాల్లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు-ఎంపీడీవో అబ్దుల్ నబీ

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీలలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో అబ్దుల్ నబీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈనెల 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు.ప్రతి గ్రామ పంచాయతీలోనూ, విద్యార్థులతో పాటు గ్రామ సచివాలయ ఉద్యోగులతో ఎస్హెచ్జి సభ్యులతోను ర్యాలీ నిర్వహించి.. మానవహారం ఏర్పాటు చేసి, గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించామని తెలిపారు. గ్రీన్ అంబాసిడర్స్ కు వైద్య పరిచారు కూడా నిర్వహించామని స్కూలు పిల్లలకు, గ్రామ ప్రజలకు తడి చెత్త పొడి చెత్త పైన అవగాహన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రావులచెరువు ప్రాథమిక పాఠశాల ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మాత్రలు కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావల చెరువు విస్తరణ అధికారి, రేగాటిపల్లి నందు మండల విద్యాధికారి, పోతుకుంటలో మండల విద్యాశాఖ అధికారి, అసిస్టెంట్ ఇంజనీర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోని పాత తహసీల్దార్ కార్యాలయం సమీపన అద్దె ఇంటిలో నివాసం ఉంటున్న యువకుడు మంగళవారం మధ్యాహ్నం ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు..మృతుడు వడ్డే భార్గవ్ (27) డ్రైవర్‌గా వెళ్తూ జీవించేవాడు.అదే గ్రామానికి చెందిన కుంచపు అనూషతో ఇతను ఏడేళ్లుగా సహజీవనం చేసుకుంటూ ఉంటున్నారు. అయితే ఈమె ప్రవర్తన సరిగా లేకపోవడంతో పలుమార్లు ఘర్షణలు కూడా జరిగాయి.ఆమె మరొక ట్రాక్టర్ డ్రైవర్ శ్రీనివాసులుతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నది. ఈ విషయం మృతుడు భార్గవకు తెలియడంతో ఆమెను తీవ్రంగా మందలించాడు. దీంతో వారం రోజుల క్రితం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. ఇరువురికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఆమె తిరిగి శ్రీనివాసులును పిలుచుకొని గ్రామం వదిలి వెళ్ళిపోయారు. దీంతో మనస్థాపానికి గురై ఆయన ఇంటిలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. ఈ విషయం పోలీసులకు తెలియడంతో సంఘటనా స్థలాన్ని సీఐ ఇందర పరిశీలించి కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండకు తరలించామని ఈ కేసును దర్యాప్తు చేస్తున్నట్టు ఆమె తెలిపారు.

అన్నదమ్ముల మధ్య ఆస్తి విషయంలో ఘర్షణ

విశాలాంధ్ర-రామగిరి: అన్నదమ్ముల మధ్య ఆస్తి విషయంలో ఘర్షణ చోటు చేసుకున్న సంఘటన రామగిరి మండలంలో జరిగింది. ఎస్సై జి.సుధాకర్ యాదవ్ తెలిపిన వివరాల మేరకు మాదాపురంలో లక్ష్మీనారాయణ కుమారులు నరసింహులు, సుధీర్ మధ్య బాగ పరిష్కారాల్లో కొద్ది రోజులుగా ఆస్తి గొడవలు ఉన్నాయి.మంగళవారం ఉదయం సుధీర్ తనవాటా తనకు ఇవ్వాలని నరసింహులును అడగ్గా కోపోద్రిక్తుడైన ఆయన తమ్ముడు సుధీర్‌ను రాయితో తలపై కొట్టగా రక్తపు గాయాలయ్యాయి. సుధీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై తెలిపారు

కర్ణాటక అక్రమ మద్యం స్వాధీనం-ఆటో సీజ్

విశాలాంధ్ర-అమడగూరు:

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని వెంకటనారాయణ పల్లి క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా కదిరికి చెందిన షేక్ బాబావలి కర్ణాటక నుండి అక్రమ మద్యన్ని ఆంధ్రకు తరలించి ప్రజలకు అధికధారులకు విక్రయించడం కోసం అక్రమ మద్యన్ని తరలిస్తుండగా ఎస్సై వెంకట్ నారాయణ, హెడ్ కానిస్టేబుల్ సూర్య నారాయణ, విజయ్ కుమార్ జేబీ ఉల్లాలు ముద్దాయిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి దాదాపు రూ.28 వేల అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని ఆటోను సీజ్ చేసి ముద్దాయిని కదిరి కోర్టుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ముద్దాయిని చాకచక్యంగా పట్టుకున్నందుకు నల్లమాడ నూతన సీఐ నరేంద్ర రెడ్డి సిబ్బందిని అభినందించారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర-అగళి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆర్డిటి కమ్యూనిటీ భవనంలో జడ్పీటీసీ ఉమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది.వైద్య శిబిరంలో 150 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 122 మంది శస్త్ర చికిత్సలకు ఎంపికైనట్లు జెడ్పిటి ఉమేష్ తెలిపారు, మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి కంటి రోగులు వచ్చి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించుకున్నారని శస్త్ర చికిత్సలకు ఎంపికైన వారికి బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారిచే ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి కంటి అద్దాలు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.పి.బ్యాడిగరలోని రంగనాథ్ అనే యువకుడు అంగవైకల్యం చెందగా ఇతనికి రెండు కళ్లు కూడా సక్రమంగా కనబడకపోవడం వల్ల ఇతడు కంటి శస్త్ర చికిత్సకు ఎంపికయ్యారని జడ్పిటిసి తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం నాయకులు కన్వీనర్ కుమారస్వామి, డా. కృష్ణప్ప, మాజీ ఎంపీపీ నరసింహప్ప, మాజీ సర్పంచు రవికుమార్ కసాపురం శివన్న, హనుమనపల్లి భూతరాజు రాజగోపాల్‌లు పాల్గొన్నారు.

కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ స్వచ్ఛతాహి సేవ

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి. గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. ప్రభాకర్ రెడ్డిల అధ్యక్షతన టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ , విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నడుమ " స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం ప్రారంభం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం, క్రీడలు మరియు యువజన వ్యవహారాల శాఖ అధ్వర్యంలో సెప్టెంబర్ 17-అక్టోబర్ 2 వరకు కార్యక్రమలు తలపెట్టడం జరిగింది అని,అందులో భాగంగా పాదులుచేసి మొక్కలు నాటే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా కలశాల ప్రధానోపాధ్యాయుడు ప్రతివ్యక్తి తమ మాతృమూర్తి పేరుతో తలా ఒక్క మొక్కను నాటాలని విద్యార్థులని ఉద్దేశించి పేర్కొన్నారు.కార్యక్రమంలో డా.త్రివేణి, డా.ఎస్.షమీవుల్లా, డాక్టర్ బి.గోపాల్‌నాయక్, ఎ.కిరణ్ కుమార్, ఎం.భువనేశ్వరి, పుష్పవతి, బి.ఆనంద్,వి.హైమవతి, మీనా, ధనుంజయ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఎం ఆవాస్ యోజన గృహాలను ప్రారంభించిన ఎంపీ

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక ఎన్టీఆర్ కాలనీ సమీపంలో ఉన్న కాలనీలో నిర్మించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రధానమంత్రి పేరు మీద ఉన్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ /అర్బన్ 2.0 గృహాలను ఎంపీ బి కే పార్థసారథి ప్రారంభించారు.అనంతరం ప్రభుత్వ అధికారులతో ఈ కాలనీలో ఇళ్ల నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భారత దేశ ప్రధానమంత్రి శ్రీ దామోదర్ నరేంద్ర మోడీ గారి 74 వ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి నాయకులు డాక్టర్ గోపీనాథ్ తో కలసి కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి భర్త సవిత వెంకటేశ్వర రావు, పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్,పెనుకొండ తహసీల్దారు శ్రీధర్, మండల అభివృద్ధి అధికారి, శివ శంకరప్ప, గృహ నిర్మాణ అధికారులు, తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ కృషి చేయండి

విశాలాంధ్ర-రొళ్ల: పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో ఆజాద్,ఈ.ఓ.ఆర్.డి కృష్ణప్ప ఐసిడిఎస్ సూపర్వైజర్ సన్నమ్మ తెలిపారు.ప్రభుత్వం ఆదేశాల మేరక స్వచ్ఛ సహి సేవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలిలో మంగళవారం స్వచ్ఛ సహి సేవా కార్యక్రమన్ని ప్రారంభించారు. తోలుత ర్యాలీలో విద్యార్థులు ఆయా శాఖల అధికారులు జిల్లా పరిషత్ పాఠశాల నుండి బస్టాండ్ వరకు ప్ల కార్డులు చేతపట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణంలో మానవ హారం ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ప్రతిఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి తమ వంతు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో వీధుల్లో పాఠశాలలు, కళాశాలలో ప్రభుత్వ ఆసుపత్రులను పరిశుభ్రతగా ఉంచాలన్నారు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమం మంగళవారం నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. సర్పంచులు, అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఏపీవో ఓబులప్ప, పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్,మహిళా పోలీసులు,ఆశ వర్కర్లు,విద్యార్థులు ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అనంత పద్మనాభ స్వామి వ్రత వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలోని పూజారి స్వగృహంలో అనంత పద్మనాభస్వామి వ్రతాన్ని ఆర్య వైశ్యులు, భక్తాదులు, దంపతుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత పద్మ నాభ స్వామి ఉత్సవ విగ్రహానికి పలు పూజలతో పాటు ప్రత్యేకంగా అభిషే కాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని వివిధ పూలతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. గణపతి పూజ, యమునా పూజలతోపాటు అనంత పద్మనాభ స్వామి వ్రతం వ్రతం యొక్క కథను కూడా అర్చకులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆలయ కమిటీ, ఆర్యవైశ్య యువజన, ఆర్యవైశ్య వాసవి మహిళా మండలి, వివిధ అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

పీఎం ఆవాస్ యోజన లబ్ధిదారులకు గృహాలు అందజేత

విశాలాంధ్ర-పుట్టపర్తి: పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని దేశ ప్రధాని గౌరవ నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. పట్టణ ప్రాంత పేదల కోసం పిఎంఏవై అర్బన్, గ్రామీణ ప్రాంతాల కోసం పిఎంఏవై గ్రామీణ్ పథకాలను ప్రవేశ పెట్టారు. లబ్దిదారులకు ఇళ్లు పంపిణీ చేశారు. ఒడిషా రాష్ట్రంలో అత్యంత వేడుకగా జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రత్యక్ష ప్రసారం చేశారు. పిఎంఏవై ప్రారంభ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, స్థానిక ఎమ్మెల్యే సింధూర, మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఓబుళపతి, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, పుట్టపర్తి మున్సిపాలిటీ కమిషనర్ ప్రహ్లాద తిలకించారు. పిఎంఏవై గ్రామీణ్ పథకం క్రింద పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో లబ్దిదారులు ఏ తులసి, పల్లవి, సరస్వతి, శాంతమ్మ బాయ్, సుగుణమ్మ, వినోద్ పద్మావతి, నాగమణి, సుమబాయ్, అమీనా ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేయగా, వారికి ఇళ్ల తాళాలు అంద జేశారు. ప్రభుత్వ పథకాన్ని వినియోగించుకొని ఇళ్లను పూర్తి చేసుకున్నందుకు లబ్దిదారులను కలెక్టర్, ఎంఎల్ఏ అభినందించారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, మున్సిపాలిటీ, మెప్మా, టిడ్కో ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్దిదారులు పాల్గొన్నారు.

అర్థమయ్యే రీతిలో విద్య బోధన సాగించాలి-మండల విద్యాధికారి

విశాలాంధ్ర-రొళ్ల: విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠశాలలో అర్థమయ్యే రీతిలో బోధన సాగించాలని మండల విద్యాధికారి శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రొళ్ల,హెూట్టిబెట్ట బి.జి హళ్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాల్లో భాగంగా హెూట్టిబెట్టా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాప్రదేశ్‌లో చేపట్టవలసిన కార్యక్రమాలు గురించి తెలియజేశారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు విద్యార్థులు ఆనందిస్తూ నేర్చుకునే విధంగా కృత్యాలు నిర్వహించి విద్యార్థులకు బోధించాలన్నారు. తర్వాతి నెలలో చేపట్టవలసిన విద్యాప్రవేశ కార్యక్రమాల గురించి ఉపాధ్యాయులు సన్నద్ధం కావాలని సూచించారు. టీచింగ్ టూల్ గురించి మండల విద్యాశాఖ అధికారి సంబంధిత శిక్షణ పొందిన అంశాల ద్వారా విషయాలు ఉపాధ్యాయులు తెలుసుకోవాలన్నారు. తరగతి గదిలో వాటిని అమలు, పాఠశాలలో వెనుక బడిన విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధ చూపి వారికి ఎక్కడైతే శిక్షణ అవసరం అయ్యిందో అక్కడ మరింత శ్రద్ధగా శిక్షణ ఇచ్చి విద్యార్థులను అభివృద్ధి చేయాలని కోరారు.అలాగే ప్రభుత్వ ఆదేశానుసారం పాఠశాలల్లోని తరగతులలో విద్యార్థుల యొక్క తల్లుల గ్రూపులను ఏర్పాటు చేసి వాటి యొక్క ప్రాధాన్యతను ఉపయోగాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-గోరంట్ల: స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులతో కలసి ఎంపీడీవో రఘునాథ్ గుప్తా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ప్ల కార్డులు చేతపట్టి బాలికల పాఠశాల వద్ద నుండి గ్రామ పుర వీధుల్లోకూటమి నాయకులు, ఉపాధ్యాయులు,సచివాలయ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సర్కిల్‌లో మానవ హారంగా ఏర్పడి,విద్యార్థులతో,ఉపాధ్యాయులతో,నాయకులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు స్వచ్ఛ భారత్ వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం గాంధీ జయంతి వరకు ప్రతి రోజు ఓ కార్యక్రమం ఉంటుందన్నారు. మన పరిశరాలను శుభ్రంగ ఉంచుకోవాలని,చెత్త ఎక్కడ బడితే అక్కడ వేయకుండాచూడాలని, గ్రామాలు అహ్లాదకర వాతావరణం ఏర్పడేందుకు ప్రతీ ఒక్కరూ దోహద పడాలన్నారు.ఈకార్యక్రమంలో కార్యదర్శి బాబురావు, మండల విద్యాధికారి గోపాల్, ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ బొట్టు శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, శంకర్ రెడ్డి, శంకర, జనసేన నాయకులు సంతోష్, ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-అగళి : ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఎంపీడీవో, రవి ప్రసాద్ జడ్పీటీసీ ఉమేష్ కోరారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో అధికారులు ప్రజా ప్రతినిధులు విద్యార్థులతో కలిసి పురవీధుల గుండా స్వచ్ఛత హి సేవా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ :- ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తకుప్పలను తొలగించాలన్నారు.. డ్రైనేజ్ క్లీన్, ప్లాస్టిక్ కవర్లు వేరడం, రోడ్లను ఊడవడం, పిచ్చి మొక్కలను తొలగించమన్నారు.. ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్ తోపాటు ఇతర నాయకులు మండల ప్రధాన కార్యదర్శి జయప్ప, బొమ్మరసనపల్లి లింగరాజు, కసాపురం శివన్న, భూతరాజు, ఈఓఆర్డి పద్మ, పంచాయతీ కార్యదర్శులు రంగనాథ్, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతకు అందరి సహకారంతోనే సాధ్యం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణ పరిశుభ్రతకు ప్రజలందరి సహకారంతోనే అది సాధ్యమని బిజెపి మంత్రి కార్యాలయం హరీష్ బాబు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని పలు కూడలిలో ఫ్లెక్సీలు పట్టుకొని ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ ఇళ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటూ చెత్తను కచ్చితంగా చెత్తకుండీలోనే వేయాలని తెలిపారు. అనంతరం రోడ్లను శుభ్రపరిచారు. స్వచ్ఛ ధర్మవరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అందుకు పట్టణ ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. తమ ఇళ్ళతోపాటు పరిసరాలు కూడా శుభ్రంగా ఉంటే ఎలాంటి రోగాలు దరి చేరవని తెలిపారు. అదేవిధంగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల అనేక జబ్బులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రధానమంత్రి మోడీ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు బ్రెడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం గౌడ్, టిడిపి నాయకులు భీమనేని ప్రసాద్ నాయుడు, చీమల రామాంజి, బిజెపి నాయకులు గూండా పుల్లయ్య సాకే ఓబులేసు, జింక చంద్రశేఖర్, రామాంజనేయులు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్లు సామ్సన్, కేశవ, ఏఈ. ప్రతాప్ కేశవ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు వైద్యం చేయడమే మా లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు వైద్యం చేయడమే మా లక్ష్యము అని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని తొగటవీధిలో శ్రీ శాంతకళ చౌడేశ్వరి ఆలయం ఆవరణలో ఈనెల 22న ఆదివారం ఉదయం 10 నుండి 2 గంటల వరకు 13వ ఉచిత వైద్య చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రముఖ డాక్టర్లచే ఈ వైద్య చికిత్స శిబిరమును నిర్వహిస్తూ, ఉచితంగా వైద్య చికిత్సలతో పాటు ఒక నెలకు సరిపడు మందులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా శీలం సావిత్రమ్మ, శ్రీరాములు వారి కుమారుడు రమ్యానాగిని, జయ ప్రకాష్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ వైద్యులైన డా. వివేక్ కుళ్లాయప్ప-దంత వైద్యులు, డా. వెంకటేశ్వర్లు-చిన్నపిల్లల వైద్య నిపుణులు, డా.సాయిస్వరూప్- జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్, డా.సతీష్ కుమార్- ఎముకల వైద్య నిపుణులు, డాక్టర్ జైదీప్ నేత- గ్యాస్ట్రో ఎండ్రాలజిస్ట్ హైదరాబాద్, డా.విట్టల్ దత్త వైద్యులు వైద్య చికిత్సలను నిర్వహిస్తారని తెలిపారు. దాతల సహాయ సహకారాలతోనే ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్యచికిత్స శిబిరాన్ని పేద ప్రజలు వృద్ధులు, సద్వినియోగం చేసుకొని, తమ ఆరోగ్యముని పదిలంగా చేసుకోవాలని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బీజేపీ నాయకులు పండ్లు,బ్రెడ్లు పంచి పెట్టారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ అంబటి సతీష్ కుమార్ మాట్లాడుతూ దేశాన్ని ప్రగతి పదంలో నడిపిస్తున్న ఘనత భారత ప్రధాని నరేంద్ర మోదీ కే సాధ్యమన్నారు.ఆయన వెంట బీజేపీ నాయకులు డోలా రాజారెడ్డి,గుండా పుల్లయ్య,జింకా చంద్రశేఖర్ తదితరులున్నారు.

స్వచ్ఛతా హి సేవతోనే అభివృద్ధి

విశాలాంధ్ర-ధర్మవరం: స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంతోనే అభివృద్ధి, పరిశుభ్రత, చక్కటి ఆరోగ్యం లభిస్తుందని రైల్వే స్టేషన్ మాస్టర్ నరసింహా నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు రైల్వేటేషన్‌లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ఈనెల 14 నుంచి అక్టోబర్ 2 వరకు వివిధ రూపాల్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీలో రైల్వే ప్రయాణికులకు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి రైల్వే ఉద్యోగి స్వచ్ఛతహి సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా సహాయ సహకారాలు అందించాలని వారు తెలిపారు. స్వచ్ఛత రైల్వే స్టేషన్గా మార్పు చేసేందుకు ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఎంతో అవసరమన్నారు.కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్లు మస్తాన్వలి, చీఫ్ హెల్త్ ఇన్స్పెక్టర్ దామోదరమూర్తి, కమర్షియల్ సూపర్వైజర్ ముద్దన్న, వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ శివశంకర్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఆపరేటింగ్, కమర్షియల్, క్లీన్ స్టాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పెనుకొండలో స్వచ్ఛత హి సేవ

విశాలాంధ్ర-పెనుకొండ:స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నుండి అక్టోబర్ 2 వరకు స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛ జరుగుతుంది. ఇందులో భాగంగా మొదటి రోజు కళాశాలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ కే సుదర్శన్, ఎన్ఎస్ఎస్ పివోలు హఫీజ్, శంకర్ నాయక్, శ్రీలేఖ, మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 18,సెప్టెంబరు 2024

పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి-జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం: ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక రాణి నగర్ లోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం లోని కళ్యాణ మండపం నందు విశ్వ కర్మ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ పాల్గొని విశ్వ కర్మ చిత్రపటానికి పూలమాలలు , జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,.. పీఎం విశ్వకర్మ పథకం ను సద్వినియోగం చేసుకోవాలని విశ్వకర్మ ప్రోగ్రాంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్టేట్ ప్రోగ్రామ్ గా అనంతపురం జిల్లాలోనే కాకుండా ప్రతి ఒక్క జిల్లాలో ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమం చాలా గొప్పగా విజయవాడలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి పీఎం విశ్వకర్మ అని ఏర్పాటు చేయడం జరిగిందని, మన భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో, వివిధ రకాల జాతులు , వివిధ రకాల కులాల వారు ఉన్నారని, వివిధ రకాల పనులు చేసే వారు ఉన్నారని వాటిలో ఆంధ్రప్రదేశ్లో పి ఎం విశ్వ కర్మ యోజన పథకం కింద 18 రకాలైన చేతి వృత్తుల వారికి గుర్తించడం జరిగిందన్నారు. వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని 2023 సెప్టెంబర్ 17 న కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింద న్నారు. ఈ పథకం కింద ఎంపికై ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మొదటి విడతలో ఋణ సౌకర్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ను సరైన రీతిలో అర్హులందరూ సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు. శిక్షణ పొందే కాలంలో రోజుకు 500 రూపాయలు చొప్పున వీరికి స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ పూర్తి తరువాత వారు సెల్ఫ్ ఎంప్లాయిడ్ గా ఉండాలని వారు నేర్చుకున్న విద్యను వారి ఉపాధిగా చేసుకునే విధంగా చూడాలన్నారు. ఈ శిక్షణ పొందిన వారికి టూల్ కిట్, స్టైఫండ్, లక్ష రూపాయల ఋణ సౌకర్యం తో పాటు అధునాతన పనిముట్లు, ఎలా ఉపయోగించి తమ నైపుణ్యాన్ని మెరుగు పరచుకోవాలన్నది తెలియజేయడం జరుగుతుందన్నారు. దీనితో పాటు, కేంద్ర ప్రభుత్వం జారీ చేయు ధృవ పత్రము మరియు గుర్తింపు కార్డు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ఒక పనిని గురువుల నుండి శిష్యులకు కానీ, వంశ పారంపర్యంగా కుటుంబ సభ్యులకు, మరొకరికి నేర్పించే విధంగా కానీ లేదంటే గ్రామాల్లో మరొకరికి నేర్పే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, అనంతపురం అర్బన్ తాహసిల్దార్ హరిబాబు , విశ్వకుల వివిధ కుల పెద్దలు, విశ్వకుల ఆలయ కమిటీ సభ్యులు , విద్యార్థులు, ప్రజలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఉరవకొండ : బాల్య వివాహాలపై రేట్స్ స్వచ్ఛంద సంస్థ మంగళ వారం ఉరవకొండలో వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా రేట్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు భానుజా మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని, తెలిపారు. 18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్లలోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసింది. మైనర్ బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్స్ చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని తెలిపారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. బాల్య వివాహం నేరం %-% చట్టం ప్రకారం శిక్షార్హులు, బాల్య వివాహం చేసిన.. చేసుకున్న.. ప్రోత్సహించిన రెండేళ్ల జైలు లక్ష రూపాయల జరిమానా అనే నినాదాలతో అవగాహన కల్పించారు. కేజీబీవీ, ఏవిఆర్, ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు సంస్థ ప్రతినిధులు జయమ్మ, సుమలత కిషన్ మిత్ర హెల్ప్ లైన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నులి పురుగుల నిర్మూలించడానికే అల్బెండాజోల్ మాత్రలు పంపిణి

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగులు నిర్మూలన కార్యక్రమంలో భాగముగాఅనంతపురం పట్టణం లోని రాజేంద్ర మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు 400 యం జి అల్బెండాజోల్ మాత్రలు పంపిణి కార్యక్రమం లాంఛనంగా విద్యార్థులకు టాబ్లెట్స్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా జిల్లా పరిషత్ చైర్ పర్స న్ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబిదేవి ,నగరపాలక డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కరరెడ్డి, సాహితి స్రవంతి ,జిల్లా విద్యా శాఖ అధికారి వరలక్ష్మి ,ఐసిడి యస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి, డిసిహెచ్‌యస్ డాపాల్ రవికుమార్,పాల్గొని పాఠశాల విద్యార్థిని ,విద్యార్థులకు మాత్రలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ మాటాడుతూ ఒక సంవత్సరం వయస్సు నుండి 19 సంవత్సరాల వయస్సు వరకు పిల్ల లందరు తప్పక అల్బెండాజోల్ 400 యం జి మాత్రలు నమిలి మింగాలని,ఎవరు భయపడ వలసిన అవ సరం లేదని,అందరూ ఆరోగ్య వంతంగా ఉంటేనే చదువు తో పాటు అన్ని రకాలుగా సంతోషంగా ఉంటారన్నారు. మీతో పాటు మీ ఇంటి నందు వుండు అందరికి ఆరోగ్యం గురించి తెలియజేయాలన్నారు. తరువాత జరిగే డి వార్మింగ్ ప్రోగ్రాం కు విద్యార్థుల తల్లి తండ్రులను కూడా వచ్చేలా చూడాలని తెలిపారు . అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు డీవార్మింగ్ కార్యక్రం కు సంబంధించి విద్యార్థుల అవగాహనకోసం సరదాగా పలు ప్రశ్నలను అడిగి ముందుగా సమాధానం చెప్పిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ డా ఈ బి దేవి మాట్లాడుతూ ఈ రోజు జిల్లా లో అన్ని పాఠశాలలు , అంగన్వాడీ కేంద్రాలు నందు డీవార్మింగు 400 యం జి టాబ్లెట్స్ వేయడం జరుగుతుందని మిస్ ఐన పిల్ల లకు 25 వ తేదీన మాపాప్ అందరికి వేయడం జరుగుతుందని కాబట్టి ఒక సంవత్సరం వయసు నుండి 19 సంవత్సరాల పిల్ల లందురు ఆల్బండాజోల్ 400 ఎం జి. టాబ్లెట్స్ వేసుకోవాలని కోరారు. ఇదే సందర్భంలో స్కూల్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డా నారాయణ స్వామి విద్యార్థులు చేత హ్యాండ్ వాష్ గురించి డెమోన్స్ట్రేషన్ చేసి చేతుల శుభ్రత వల్ల ప్రయోజ నాలను ఇతర పిల్ల లకు తెలియ జేశారు. ఐ సి డి యస్ ,పీడీ శ్రీదేవి న్యూట్రిషన్ ప్రాముఖ్యత ను గూర్చి ప్రదర్శన ఏర్పాటు చేయగ కలెక్టర్ సందర్శించి ప్రశంసించారు.కార్యక్రమంలో ఆర్‌బి యస్ కె.జిల్లా కో-ఆర్డినేటర్ డా.నారాయణస్వామి, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డా. విష్ణుమూర్తి ,యం ఆర్ ఓ శ్రీ హరి కుమార్, ఎంఈఓ. వెంకటస్వామి, ఆరోగ్యబోధనా అధి కారి గంగాధర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రామాంజ నేయులు, ఆర్ బి యస్ కే. మేనేజర్ రజిత ,వైద్య సిబ్బంది. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామిడి: నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా స్థానిక పామిడి మోడల్ స్కూలు నందు మంగళవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. యుగంధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులందరికీ నులిపురుగులు ఎలా వ్యాప్తిచెందుతాయి వాటి వల్ల నష్టాలను ఇబ్బందుల గూర్చి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ యుగంధర్ తోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ సూపరు వైజరు శ్రీరామిరెడ్డి,హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖరరెడ్డి,ఏఎన్ యంలు, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక కరణం చిక్కప్ప ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మల్లికార్జున ఆధ్వర్యంలో జరుపుకున్నారు. అనం తరం వారు మాట్లాడుతూపిల్లల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితేపోషకారాహా లోపం, రక్తహీనత, ఎదుగుదల లోపాలుపిల్లలలో కనిపిస్తాయన్నారు.అలాంటిలక్షణాలు కని పించిన తక్షణమే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

విశాలాంధ్ర-బొమ్మనహాల్: జాతీయ నులి పురుగుల నిర్మూలన దినం సందర్భంగా లింగదాల్ గ్రామంలో మంగళ వారం అన్ని అంగన్వాడీ ,మరియు పాఠశాలలు, కళాశాలల్లో 19 ఏళ్ల లోపు వారందరికీ అలబెండెజోల్ మాత్రలు మిం గించారు. అపరి శుభ్రమైన చేతులతో ఆహారం భుజించడం , బహిరంగ మల విసర్జన చేయడం,కాయగూరలు శుభ్ర పర చకుండా తినటంతో నులిపురుగులు శరీరంలోకి ప్రవేశించి రక్తహీనత వ్యాధిని కలగచేస్తుందని,కడుపు నొప్పి, ఆయాసం, అలసట,భుద్ధిమాంధ్యం కలుగ జేస్తాయన్నారు. మల విసర్జన తర్వాత,భోజనానికి ముందుచేతులు శుభ్రంగా కడుక్కోవడం, వ్యక్తిగత పరిశుభ్రత,కూరగాయలు పండ్లు కడిగిన తర్వాత భుజించాలన్నారు. శానిటరీ లెట్రిన్స్ వాడాలని విద్యార్థులకు అవగాహన కల్పించి అలబెండజోల్ మాత్రలు మింగించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, శరత్‌బాబు, ఎంఎల్‌ఎచ్‌పి అలివేలు,ఆరోగ్య కార్యకర్త వెంకట రమణ ,ఆశలు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా 'స్వచ్ఛతా హీ సేవ

విశాలాంధ్ర-ఉరవకొండ: స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా స్వచ్ఛత హీ సేవ 2024 అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఈ కార్యక్రమంలో ప్రజలందరూ కూడా భాగస్వామ్యం కావాలని. వజ్రకరూరు మండలం జరట్ల రాంపురం గ్రామ సర్పంచ్ తిరుపాల్ యాదవ్ తెలిపారు. మంగళవారం గ్రామంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామపంచాయతీ సచివాలయ ఇబ్బందితో కలిసి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. 'స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత' నినాదంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణతోనే స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకుంటాయన్న మహాత్మా గాంధీ నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం హర్షనీయమన్నారు. అక్టోబర్ రెండవ తేదీన మహాత్ముని జయంతి వేడుకల సందర్భంగా పంచాయతీల్లో స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

విశాలాంధ్ర-గుత్తి: మునిసిపాలిటీ లో మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంను గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా , మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్ బి ప్రారంభించారు. అందులో భాగంగా గుత్తి మునిసిపాలిటీ కోట వీధిలో మాస్ క్లినిలినెస్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు . అందులో భాగంగా కోట వీధిలో శివాలయం నుండి కోట వీధుల్లో రామాలయం గుడి వరకు శానిటేషన్ డ్రైవ్ నిర్వహించడమైనది. శానిటేషన్ పనులు నిర్వహణ లో ప్రధాన రోడ్లు,కాలువల యందు మురుగు చెత్త మరియు కాలువల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను తీయించడము జరిగినది. కోట శివాలయం నుండి ర్యాలీ ద్వారా స్వచ్ఛతాహి సేవా, పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత , పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం అనే నినాదాల ద్వారా పెద్దఎత్తున ర్యాలీ కార్యక్రమం జరిగినది. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు సెప్టెంబర్ 17 వ తేది నుండి నుండి అక్టోబర్ 02 వరకు జరుగుతాయని మునిసిపల్ కమీషనర్ జబ్బార్ మియా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జబ్బర్ మియా, చైర్ పర్సన్ వన్నూర్ బీ,వైస్ వై చైర్ పర్సన్లు,కౌన్సిలర్లు,రాజకీయ నాయకులు, వార్డు ఇన్ ఛార్జ్ లు,సెలబ్రిటీలు,వి.ఐ.పి లు,మునిసిపల్ అధికారులు,సచివాలయ సిబ్బంది,మెప్మా అధికారిని కెరెన్, సి.ఓ.లు సుమనదుర్గ,సురేఖ,మెప్మా ఆర్.పి.లు, మునిసిపల్ వర్కర్లు, కోట ఏరియా మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-శెట్టూరు: స్వచ్ఛత హి సేవ" కార్యక్రమం గురించి ప్రజలకు తెలిసే విధంగా ప్రతిరోజు కార్యక్రమం నిర్వహిస్తామని ఇంచార్జ్ ఎంపీడీవో రఘురామారావు , తహసిల్దార్ ఈశ్వరయ్య శెట్టి మండల్ విద్యాశాఖ అధికారి శ్రీధర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల చేత పాఠశాల నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ - 2024 కార్యక్రమాన్ని ఈనెల 14వ తేదీన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదలుపెట్టారని, ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ప్రతిరోజు ఒక కార్యక్రమం అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందన్నారు.మండలం, గ్రామం, వీధి, మన ఇళ్ళు, మన కార్యాలయం అన్ని కూడా స్వచ్ఛంగా ఉంచాలన్నారు. 2017వ సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, ఈ సంవత్సరం స్వచ్ఛత హి సేవ పేరుతో మొదలుపెట్టామన్నారు మానవహారం నిర్వహించామని, ఇందులో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. మన గ్రామం ఎక్కడ కూడా మన చుట్టూ ఉన్న వాతావరణం స్వచ్ఛత పట్ల మన స్వభవంలోనూ, సంస్కారంలోనూ మార్పు రావాలన్నారు. స్వచ్ఛత హి సేవ కింద విజయవంతంగా కార్యక్రమాలను నిర్వహించాలని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రజా ప్రతినిధులు అధికారులు చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమార్, విద్యాశాఖ అధికారి 2 వాణి దేవి ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి వ్యాసరావు , డిజిటల్ నాగరాజ్, వీఆర్‌ఓ తిప్పేస్వామి స్కూల్ కమిటీ చైర్మన్ తిప్పేస్వామి మాజీ జెడ్పిటిసి గురు ప్రసాద్, జనసేన మండల అధ్యక్షుడు కాంతరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-శింగనమల: నార్పల మండల కేంద్రం లో

ఎంపీడీవో దివాకర్ ఈవో ఆర్ డి శైలజా రాణి ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ఉపసర్పంచ్ గవ్వల శ్రీరాములు ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత దాని ప్రాధాన్యత, మరుగుదొడ్ల యొక్క ఆవశ్యకత, పర్యావరణ పరిరక్షణ నినాదాలు చేస్తూ మండల కేంద్రమైన నార్పల లో ర్యాలీ నిర్వహించారు, అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల, పలు పాఠశాలల్లో ఇతర ప్రాంతాల్లో పరిసరాలను పరిశుభ్రం చేశారు,అదేవిధంగా మండలంలోని గ్రామ పంచాయతీలలో కూడా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ప్రారంభించారు, ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు జరుగుతాయని తెలిపారు, అనంతరం బాలుర పాఠశాల ఆవరణంలో పొడి చెత్త తడి చెత్త పై విద్యార్థులకు అధికారులు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు చరణ్, శ్రీనివాసులు, పరశురాం, జనసేన నాయకులు గంజిగుంట రామకృష్ణ, తుపాకుల విజయ భాస్కర్ వార్డు మెంబర్ నాగభూషణ ఉపాధ్యాయులు చెన్నకేసవ, దావూద్, లింగన్న,హరనాథ్, రాజేశ్వరి, పంచాయతీ కార్మికులు ప్రభుదాస్, శివ శంకర్, శ్రీనివాసులు, నారాయణస్వామి, బాలాజీ నాయక్ ,లక్ష్మీనారాయణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బొమ్మనహాల్: గ్రామాలలో శుభ్రత, పరిశుభ్రత

15 రోజులపాటు సచివాలయ సిబ్బంది స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు నిర్వహించాలని తహసిల్దార్ మునివేలు, ఈవోపీఆర్డీ దాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన బొమ్మనహాల్ లోని స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అన్ని పంచాయతీ కేంద్రాలలో పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ర్యాలీ నిర్వహించి శు భ్రత, పరిశుభ్రత పై ప్రజలు అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ, మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛతహి సేవా కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛతాహి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లికార్జున, ఎస్సై నబిరసూల్, సర్పంచ్ వన్నమ్మ, ప్రధానోపాధ్యాయులు రాజుకుమార్, పయ్యావుల అనిల్, లాలుస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడును అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గ కేంద్ర మైన రాప్తాడును ఎమ్మెల్యే పరిటాల సునీత సారథ్యంలో అన్ని విధా

లా అభివృద్ధి చేస్తామని టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ అన్నారు. ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బుక్కచెర్ల -తోపుదుర్తి వెళ్ళే మట్టి రోడ్డు ను మరమ్మతులు చేసి మంగళవారం ప్రారంభించారు. గత ప్రభుత్వంలో రాప్తాడును అభివృద్ధి చేయాలని మొరపెట్టుకున్నా గత పాలకులు పట్టించుకోలేదన్నారు. ఆయా ప్రాంతాలలో అభివృద్ధి పనులు వేగవంతం చేశామన్నారు. వర్షపు నీరు ప్రవాహంతో దెబ్బ తిన్న కాల్వలు, స్లాగు చేస్తున్నామన్నారు. జి.కొత్తపల్లి నుండి బుక్కచెర్ల , కాట్నేకాల్వ , కక్కలపల్లి చెరువులకు నీరు వెళ్లే కాలువలను, సీసీ రోడ్లను కూడా మరమ్మతులు చేస్తున్నామన్నారు. అదేవిధంగా జి. కొత్తపల్లిలో వాటర్ ప్లాంట్ ను పరిశీలించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప, తెలుగు యువత రాజశేఖర్ రెడ్డి, నాయకులు కొత్తపల్లి సోమర నారాయణస్వామి, బ్రహ్మానంద రెడ్డి, ఓబిలేసు, జయప్ప, రామానాయుడు, బొమ్మేపర్తి శీనా తదితరులు ఉన్నారు.

వైభవంగా శ్రీ మారెమ్మ జాతర



విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఉప్పరహాల్ క్రాస్ లో వెలసిన శ్రీ మారమ్మదేవి ఊరిదేవర జాతర మంగళవారం వైభ వంగా సాగింది. సోమ, మంగళవారాల్లో రెండు రోజుల పాటు అమ్మవారికి విశేష పూజలు జరిగాయి. ఐదేళ్ల ఒక్క సారి భాద్రపద మాసంలో అమ్మవారి దేవర కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.మంగళవారం గ్రామస్తులు పెద్దఎత్తున కుం భ మహోత్సవం నిర్వహించారు. గంగాజలంతో అభిషే కించి అమ్మవారికి పుష్పాలంకరణ చేసి కుంభాలతో నైవే ద్యం సమర్పించి మహా మంగళ హారతి ఇచ్చి. పొట్టేళ్లను బలి ఇచ్చారు. తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, టీడీపీ నాయకులు ముల్లంగి నారాయణస్వామి, ఎస్పీ నాగరాజు, పయ్యావుల మోహన్, మాలపాటి ధనంజయ, గోరంట్ల వెంకటేశులు, కావాలి రాము, ఆలయ కమిటీ సభ్యులు రాజు, కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ క్రీడా ఎంపిక పోటీలు

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూర్ మండ లంలోని పాఠశాల విద్యార్థుల మధ్య ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా ఎంపిక పోటీలు ఈ నెల 20,21 వ తేదీ శుక్ర ,శనివారం రోజు జరుగుతాయని మండల కోఆర్డినేటర్ నాగ రాజు తెలిపారు. ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఉదయం 9 గంటల నుండి ఈ ఎంపికలు జరుగుతాయి. ఆసక్తి గల క్రీడాకారులు మీ వ్యాయామ ఉపా ధ్యాయులతో కలిసి రావాలని కోరారు. క్రీడా కారుల పేర్లు నమోదు పత్రంలో రాసి ప్రధా నోపాధ్యాయుల సంతకంతో నిర్వాహకులకు అందజేయాల్సి ఉంటుందన్నారు. 14 ఏళ్ల లోపు, 17 ఏళ్ల లోపు బాల బాలికల విభా గాల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్, షటిల్ బ్యా ట్మింటన్, యోగా, అథ్లెటిక్స్ చెస్ క్రీడల్లో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు.

మండల విద్యాధికారులు నరసింహారెడ్డి, రామాంజనేయులు, హెచ్‌ఎం శ్రీనివాసుల ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే టీడీపీ లక్ష్యం

విశాలాంధ్ర-పెనుకొండ: విజయవాడ నగరం గొల్లపూడిలోని బీసీ భవన్ లో మంగళవారం నిర్వహించిన విశ్వకర్మ జయంత్యోత్సవంలో రాష్ట్ర బీసీ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. అన్న ఎన్టీ రామారావు, సీఎం చంద్రబాబు ప్రభుత్వాలు బీసీలకు రాజకీయంగా, సామాజికంగా పెద్దపీట వేస్తున్నాయన్నారు. జగన్ బీసీలను ఓటు బ్యాంకుగా చూసి వారిని నట్టేట ముంచేశాడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నెట్టం రఘురామయ్య, టీడీపీ నాయకులు తాత జయప్రకాశ్ నారాయణ, సింహాద్రి కనకాచారి, గురుమూర్తి, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ పోలా భాస్కర్, విశ్వకర్మ డెవలప్ మెంట్ కార్పొరేషన్ తనూజ రాణి తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయూ విద్యార్థులకు ఉజ్వల భవిత..

విశాలాంధ్ర-జేఎన్టీయూ ఏ: జవహార్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిత, ఉపాధి కల్పన అందిస్తున్నామని ఇన్ చార్జ్ వీసీ ఆచార్య హెచ్ దర్శన్ రావు పేర్కొన్నారు. అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలలో మాస్ చిప్ టెక్నాలజీ కంపెనీ నిర్వహించిన విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలో, ఎస్వీ యూనివర్సిటీ, ఐఐటి ఆర్కే వల్లి విద్యార్థులకు ప్రత్యక్ష ప్రాంగణ నియామకలలోఈ ఈఈ, ఈసీఈ విద్యార్థులకు పరీక్ష ప్రతిభా వంతులకు ముఖాముఖి ఇంటర్వ్యూలను మంగళవారం నిర్వహించారు. పరీక్షలో ఎంపికైన విద్యార్థులను వీసీ, ఓఎస్‌డి వీసీ ఆచార్య ఎన్ దేవన్న,కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి, డైరెక్టర్ విశాలి అభినందించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ.. పాఠ్యాంశాలలోని అంశాలతో పాటు పోటీ పరీక్షలకు తగిన విధంగా సన్నద్ధత అవుతూ.. నైపుణ్య ప్రమాణాలను మెరుగు పరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలోప్రాంగణ నియామకాల అధికారి డాక్టర్ జే. శ్రీనివాసులు , విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య విద్యను ప్రైవేటీకరిస్తే ఉపేక్షించేది లేదు

విశాలాంధ్ర-శింగనమల: 2024-25 విద్యా సంవత్సరం నుండి నూతన మెడికల్ కళాశాలలు నడపలేమని ఎన్‌ఎంసికి లేఖ రాయడం దౌర్భాగ్యమని,వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తామని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. పేద, సామాన్య విద్యార్థులకు వైద్య విద్య అందకుండా సీఎం చంద్రబాబు కుట్ర చేస్తున్నార న్నారు. ఈ ఏడాది ఐదు కళాశాలలు, వచ్చే ఏడాది మరో ఏడు మెడికల్ కళాశాలలు ప్రారంభించేలా కార్యాచరణను గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం రూపొందించి 1,750 ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి చర్యలు తీసుకుందని గుర్తు చేశారు.